ఆంధ్రభూమి వివిధ వార్షిక సంచిక

ఆదివారం 6-6-1971

హైదరాబాద్ అజ్ఞాత చరిత్ర పుటలు-5

రేణుకుంట అమరవీరుడు

తెలంగాణాలో రజాకార్ల దురంతాలను సాహసంతో ప్రతిఘటించిన అమరవీరులలో శ్రీ చింతపూడి రామరెడ్డి ఒకరు. నల్గొండ జిల్లాలోని గ్రామం రేణుకుంట ఆయనవల్ల హైదరాబాద్ చరిత్రలో చిరకాలం నిలిచిపోయింది, భువనగిరి తాలూకాలో ఉన్న ఈ గ్రామానికి యాదగిరిగుట్ట మార్గంగా వెళ్ళవలసివుంటుంది. ఈనాటికి సరియైనమార్గం లేనందువల్ల భువనగిరి నుండి 20మైళ్ల ప్రయాణంచేసి నర్వీసు జన్నుద్వారా ఈ గ్రామంచేరడానికిదాదాపు రెండుగంటలు పట్టింది.

ఒకనాడు హైద్రాబాద్‌రేడియో, ఆనాటి వార్తాపత్రికలు రేణుకుంట గురించి, ఆ గ్రామవాసి రామరెడ్డిగురించి ప్రత్యేకించి వార్తా ప్రకటించవలసి వచ్చింది. కొంతకాలం నిజాం సాయుధబలగాన్ని, రజాకార్ల దుండగాలను విజయవంతంగా అరికట్టిన

ఖండేరావు కులకర్ణి

రామరెడ్డి గురించి ఈనాటికి ప్రజలు చెప్పుకుంటూ వుంటారు. ఈ చుట్టుప్రక్కల గ్రామాల్లో బాలసంతులు అనే విధుకులు రామిరెడ్డి వీరగాథను గానంచేస్తూ తిరుగుతుంటారు. ప్రత్యక్షంగా ఆ గ్రామాన్ని, అక్కడి ప్రజలను చూడాలనే ఉద్దేశంతో ఈ మధ్య అక్కడికి చిత్రకారుడు శ్రీ నరేంద్రరాయ్‌తో వెళ్లాను. ఆనాడు రామిరెడ్డితోబాటు పోరాడిన గ్రామవాసులను కలుసుకొన్నాను. ఆనాటి గ్రామ రక్షణ దళంలో ప్రముఖపాత్రవహించిన మహ్మద్ యూసూఫ్‌అలీని నల్గొండలో కలుసుకొని రామిరెడ్డిగురించి వాస్తవ వృత్తాంతాన్ని తెలుసుకొన్నాను.

రేణుకుంటలో ఈనాడు మొత్తం 240 ఇళ్ళు ఉన్నాయి. ఆరోజుల్లో కేవలం 260 గడపలుమాత్రమే ఉండేవి. ఆ గ్రామానికి పైజుదూరంలో రాజాపేట సంస్థానం, ఎనిమిది మైళ్ల దూరంలో ప్రసిద్ధి చెందిన దేవాలయం వున్న కొలనుపాక గ్రామం, ఆరు మైళ్ళ దూరంలో జగదేవపూరం గ్రామం

జీవితం గడువు
చూడి రామిరెడ్డి నిజాం
రావణానికి ఈ క్రింది
గ్రంథమునకు దారి తీసింది. ఆ గ్రామానికి
పావు మూడుమైళ్ళ దూరంలో ఉన్న
తేగంపేట్ గ్రామం ఆనాడు ఒక మర్రా
(పెన్న జాగీరు)గా ఉండేది. మహమ్మదీ
యులైన తు క్తేదార్ చనిపోగానే జాగీరు
కోసం తగాదా ప్రారంభమైంది. ఆ తు క్తే
దార్ కూతురు-కొడుకు మధ్య సాగిన
వివాదంలో రామిరెడ్డి కూతురుపక్షం వహిం
దాడు. ఆమెకు సహాయంగా ఉంటూ
అక్కడి భూములను సాగుచేయించి రక్ష
ణగా నిలుచున్నారు. తు క్తేదార్ కొడుకు
తన చెల్లెలు భూములను స్వాధీనం చేసు
కోవాలని తన ప్రయత్నాలు కొనసాగిం
చాడు, రామిరెడ్డిని భయపెట్టి తరిమివేయా
లని అతను హైద్రాబాద్ నుండి అరబ్బుల
ను తెప్పించాడు. ఆ రోజుల్లో నిజాం
పరిపాలనలో అరబ్బులకు ప్రత్యేక స్థానం
ఉండేది. వాళ్లు నిజాం ఖజానాలకు కావలా
వాళ్లుగా ఉండేవాళ్లు. అందువల్ల వారికి
కొన్ని ప్రత్యేక అధికారాలు సౌకర్యాలు
ఉండేవి. ఎవరైనా ఎదురుమాటాడితేచాలు
ఆనాటి అరబ్బులు బొడ్లోనుండి బాకుతీసి
ఉసవాటికి సిద్ధమయ్యే వాళ్లు. నిజాం
పోలీసులుకూడా వాళ్ళకు భయపడుతుండే
వారు.

ఈ అరబ్బుల ముఠా జగంపేట్ వచ్చి
రామిరెడ్డిని సవాలుచేసింది. రామిరెడ్డి నిర్భ
యంగా ఇతర గ్రామవాసుల సహాయంతో
వాళ్లను ముఖా ముఖిన ఎదుర్కొన్నాడు.
రామిరెడ్డిదళం ముందు అరబ్బులు నిలుచో
లేకపోయారు. అరబ్బుల ముఠానాయకున్ని
పట్టుకొని ముక్కు - చెవులు కోసి పంపిం

పై అంతస్తు లంగిలిపై అర్రాలు ఇప్పుడు ఉన్న స్థితిలో రామిరెడ్డి ఫోటో.
ఆ గుర్తులకు కాటదే పక్క ఫోటోలో నిలబడ్డ వాళ్ళు చూపేవారు.



రామి రెడ్డి రెండంతస్తుల మేడ

ఎదుర్కోవలసి వచ్చింది. పర్యవసానం తీవ్ర స్థాయికి వెళ్లనప్పుడు పోలీసు కానిస్టేబుల్ తుపాకి పేల్చాడు. రామిరెడ్డి వెంట్రుక వాసిలో తనప్రాణం రక్షించుకొని ఎదురు కాల్పులు జరిపాడు. ఫలితంగా పోలీసు సబ్-ఇన్స్పెక్టర్ నేలకొరిగాడు. హత్యా నేరంపై రామిరెడ్డిని అరెస్టు చేసారు. చివరికి ఈవిధంగానైనా పులి బోనులో చిక్కిందని రజాకార్లు సంతోషపడ్డారు. కాని రామిరెడ్డి ధైర్యం కోల్పోకుండా తాను హత్య చేయలేదనే అంశాన్ని నిరూపించారు. పోస్టుమార్టమ్ రిపోర్టులో ఆనలు హతుని శరీరంలో నుండి తూటా బయటపడలేదని, కానిస్టేబుల్ మాత్రమే కాల్పులు జరిపాడని సాక్ష్యాధారాలు దొరికాయి. కోర్టులో కేసు నెగ్గి రామిరెడ్డి తన గౌరవాన్ని నిలుపు

మహమ్మద్ యూసూఫ్ అలీ

కున్నాడు తాలూకా సొంతం అతని పేరు మారుమ్రోగిపోయింది.

రామిరెడ్డి ఈ కేసు వ్యవహారాలలో, ఇతర పనుల్లో తలమునకలై ఉంటూకూడా దేశ రాజకీయ పరిణామాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వుండేవాడు. 1947 ఆగస్టు15నాడు దేశం స్వేచ్ఛావాయువుల్ని పీల్చగానే రామిరెడ్డి మార్గదర్శికత్వంలో రేణుకుంట స్వాతంత్ర్యోత్సవాన్ని ఘనంగా జరుపుకుంది. కొంతకాలం గడిచినతర్వాత గాంధీజీ హత్య జరిగింది. ఈలోగా నిజాం తన స్వాతంత్ర్య ప్రతిపత్తికోసం మొండిగా వ్యవహరిస్తూనే ఉన్నాడు. రజాకార్లు మతోన్మాదంతో హిందువుల్ని పీడిస్తూ నిజాంకు అండగా నిలుచున్నారు. గ్రామాలపై దోచుకొంటున్నారు. రామిరెడ్డి నాయకత్వాన

దళాన్ని ఏర్పాటుచేశాడు. కొన ఊపిరి వరకు పోరాడి తన గ్రామాన్ని కాపాడుకోవాలనే దృఢదీక్ష రామిరెడ్డిలో నెలకొంది. అరవై తుపాకులను తెప్పించి గ్రామీణ రక్షణదళానికి అప్పగించాడు. తాను స్వయంగా రివాల్వర్‌తుపాకిని తెప్పించుకొన్నాడు. కొలిపాకనుండి పగడాల నత్తయ్య, వెదర్లపు బ్రహ్మారెడ్డి ఆయుధాల శిక్షణ ఇవ్వడానికి వచ్చారు. రామిరెడ్డి తన రెండంతస్తుల మేడ పై భాగంలో తుపాకులు అమర్చి శత్రువుల్ని ఎదుర్కోడానికి ఏర్పాట్లు చేసాడు. రాజాపేట్‌నుండి రజాకార్లు వస్తే ఎదురుగా కాల్పులు జరపడానికి వీలుగా తనమేడకు ముందువున్న పెద్దను నరికించివేయించాడు. గ్రామస్థులు రైతులు పొలాల్లో పనిచేస్తున్నా అవసరమైనవుడు గ్రామంలోకి బట్టుజట్టుగా వచ్చేయాలని కట్టుదిట్టం చేసాడు. ఈ ఏర్పాటుగురించి ముస్లిం అధికారులకు తెలిసింది. రేణుకుంటను దోపిడీచేసే అవకాశం చిక్కకుండాలే దని రజాకార్లు గోలపెట్టారు. అసలుహైద్రాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనమై పోవాలనే అభిప్రాయాన్ని రామిరెడ్డి ప్రజల్లోప్రచారం చేశారు జాతీయభావాన్ని ప్రజలలో పేల్కొల్పాడు. ఈ రాజకీయ చైతన్యాన్ని చూచికూడా ముస్లిం అధికారులు కళ్ళల్లో నిప్పులు పోసుకున్నారు. రామిరెడ్డిని ఏ విధంగానైనా నిర్మూలించాలని పన్నాగాలు పన్నసాగారు.

ఈపన్నాగం కిందనే ఒక దుష్ట దుష్టయం చక్రం చేసింది. కాలిపాక్‌లోని ముస్లిం తహసీల్దార్, జగదేవ్ పూర్‌లోని నాయబ్ అబుల్ రహ్మాన్, రాజాపేట్‌లోని రజాకార్ల నాయకుడు హాషిం అలీ, ముస్త్రాలలోని రజాకార్ల సైనికాధికారి ఛోటుమియా కలసి సాయుధ రజాకార్లు, నిజాం సైనికుల సహాయంతో రేణుకుంటపై దాడిచేయాలని కుట్రపన్నారు.

నిజాం సైనిక దళానికి చెందిన 50 మంది సిపాహీలు, 200 మంది సాయుధులైన పోలీసులు, రజాకార్లు ముస్లిం అధికార నాయకత్వంలో బయలుదేరారు. 12 లారీలలో, జీపులలో హైద్రాబాద్‌నుండి బయలుదేరిన ఈదళం ఆలేరు, కాలిపాక మార్గంద్వారా రాజాపేట్ వైపు వస్తున్నది.

'శత్రువుల రాత్రి' మేల్కొండి

మామ మాసం (ఫిబ్రవరి) అకరాలు కాలం సమీపిస్తున్న రోజులు జరిగావున్న రాత్రులు. మూడు గంటలు కావొస్తుంది. రేణుకుంటకు తూర్పు దిశలో కొండపై పడుకున్నవాళ్ళు కాళ్ళు కడుక్కుంటున్నారు. తమ గ్రామంలో నిర్మించనున్న గాంధీ మందిరానికి అవసరమైనరాతిని తొలుస్తున్నారు. కొండపైకూడని రాతిని తొలుస్తున్న ఒక వొడ్డరి దూరంగా రేగుతున్న దుమ్మును చూసాడు. అకస్మాత్తుగా కొండ మీది గ్రామంపైపు పరిగెత్తి వొచ్చాడు పగడి వాడు. పటేల్ రామిరెడ్డికి తాను చూసిన ఎత్తుగుంగించి వివరించి చెప్పాడు. రాజాపేట్ ప్రజలు చెప్పిన జీపులగురించి, రజాకార్లదళంగురించి చెబుతూ "పటేల్‌దొరా! ఇది పగవాళ్ళరాతిమేల్కొని వుండాలి" అని హెచ్చరించాడు.

నాలుగు గంటల వీరోచిత పోరాటం

వడ్డరివాడు అందజేసిన వార్త విని రామిరెడ్డి తన గ్రామ రక్షణ దళాన్ని

ఆయుధం దేసాడు దళంతోపాటు తుపాకులు పట్టుకొని గ్రామం చెలుపల ఉన్న 'ఇసుకవాగు' దగ్గరికివచ్చి పొంచిచూసాడు రాజపేట నుండి వచ్చిన ట్రక్కులు రేణుకుంటకు రెండుఫర్లాంగుల దూరంలో ఆగిపోయాయి. శత్రువులు రెండుదళాలుగావిడిపోయి రేణుకుంటను చుట్టుముడుతున్నవి. ఈలోగా రామిరెడ్డి దళంలో నుండి ఒక తను కాల్పులు జరిపారు. అయినా ఎదురి పక్షం నుండి ఎదురు కాల్పులు జరగలేదు రామిరెడ్డి తన దళాన్ని వెనక్కి నడిపించి గ్రామంలోని తన మేడ పైకి ఎక్కి చురుగ్గా శత్రువునిఎదుర్కోడానికి ఏర్పాట్లు సాగించాడు. ఈలోగా గ్రామస్థులందరు తుపాకి కాల్పులు విని పేల్కొన్నారు. కొన్ని కుటుంబాలు వచ్చి రామిరెడ్డి భవంతిలో తలదాచుకున్నవి. పైనఉన్న రామిరెడ్డి తన దళంనహాయంతో తుపాకి కాల్పులు సాగించాడు ఉదయం 6గంటల నుండి10గంటల దాకా కాల్పులు కొనసాగుతూనే ఉన్నాయి రజాకార్ల దళం నిజాం సైనికుల సహాయంతో మరింత దగ్గరగా భవంతిని చుట్టుముడుతున్నది. వాళ్ళ లక్ష్యం మొదట రామిరెడ్డిని అంతంచేయాలని, ఆ తర్వాత గ్రామస్థులందరు సునాయాసంగా లొంగి

(మిగతా 6వ పేజీలో)

దేశంకోసం

కథానిక

పైలట్ కలంతంతు తన ఎం ఎస్‌సి డిగ్రీమీద కొండంత ఆశఉండేది ఆ ఆశలోనే అతను ఎన్నో పేకమేడల్ని నిర్మించుకొని, ఆ మేడల్లోనేదాపురంచేసుకుని ఎదేదో ఊహించుకున్నాడు. తన జీవితం కొద్దికుందికి మట్టి పడ్డించిన విస్తరిలా ఉండగలదని భావించాడు. భవిష్యత్తుగురించి కమ్మని కలలు కన్నాడు.

పాపం!

అవన్నీ కల్లలుగానే మిగిలిపోయాయి. నీలకంఠంలోని తాను కన్న కన్నుని రవం

లన్నీ ఒక్కొక్కటి తుడిచిపెట్టుకుపోతుంటే నిస్సహాయుడిగా చూస్తూ కూర్చోవడంకన్న మరేం చేయలేక పోయాడతను.

పాతికేళ్ళాలహాలాన్ని తరిగించుకొన్న ఆ ఎం.ఎస్.సి డిగ్రీపై ఆశలు పెంచుకొని ఎన్నో ఆశీనులు తిరిగేడు. అలా రెండు సంవత్సరాలదాకా వినుగూ విరామం లేకుండా తిరుగుతూనే రోజుల్ని దొర్లిం పూర్వమే అది అస్సాం వెళ్ళిపోయింది.

బాడు. ఎక్కడికెళ్ళినా "నో వెకన్సీ" బోర్డులు ఉరిమిచూస్తూ తరిమి కొడుతున్నాయి.

నిరుద్యోగం ప్రాణాలపై విసుగెత్తించింది

కాని భార్యాబిడ్డలకోసమైనా ప్రాణాల్ని నిలుపుకొనడానికి ప్రయత్నిస్తున్నాడు:

జీవిత నాటకరంగంనుండి తండ్రినిష్క్రమించిన్నప్పుడు తండ్రి చెప్పిన మాటలింకా జ్ఞప్తికొస్తూనే ఉన్నాయి

"నీలా ఆ సంటూ ఏదీ మిగలకుండానే వెళ్ళిపోతున్నా. ఉన్న ఆస్తినంతా కరిగించి నీది నీకే వెచ్చించాను, అయినా ఉద్యోగం లభించేలా లేదు. అస్సాంలో నీ మేన త్త రాజ్యలక్ష్మి ఉంటుంది. ఆవిడ భర్త అక్కడ టి ఎస్టేట్ అధిపతి ఈ పద్ధతినే క్యాన్సర్ వ్యాధితో మరణించేరు. ఒంటరిగానే జీవిస్తుంది. అది సహజంగా కఠినురాలే ఐనా నిన్ను ఆదరిస్తుందనే నంబిక్కతోనే నిన్ను అస్సాం పంపిస్తున్నాను. నీవు జన్మింపక లేకుండా తిరుగుతూనే రోజుల్ని దొర్లిం పూర్వమే అది అస్సాం వెళ్ళిపోయింది.

కాబట్టి నీవెన్నడూ చూడలేదు. అదిగో ఆ ప్రక్కదే దాని ఫోటో." అంటూ కళ్ళు మూసేడు.

ఉన్న యింటిని కాస్త అమ్మివేసి ఊళ్ళో దిర్చాల్సిన అప్పులన్నీ తీర్చేసి కట్టు గుడ్డలతో రైలెక్కాడు భార్యాబిడ్డలని తీసుకొని నీలకంఠం.

తీరా అంతా చూసాం వెళ్ళేసరికి మేన త్త రాజ్యలక్ష్మి గురించినతరు మాట్లాడింది. తనకు అస్సలెవరూ లేరని, అతనెవరో తెలీదంది.

నీలకంఠం మళ్ళీ సారెత్తలేకపోయాడు.

నాన్నగారిచ్చిన ఫోటోను అవిడనూ పోల్చి చూసుకొన్నాడు. కుడి బుగ్గమీద పుట్టుమచ్చకూడా ఉంది. ముమ్మూర్తులా ఆవిడే. మరి అలా అంటుందేం?

తేనేదిలేక వెనక్కు మళ్ళి హోటల్లో ఓ రూంతీసుకొని ఊరంతాతిరిగాడు. తన వూరుకెళ్ళాలంటే మూడొందలైనా కావాలి ప్రస్తుతం ఒక్క కానీ ఐనా లేదు. ఐనా తన ఊళ్ళో మాత్రం చేసేదేముంది? అక్కడ అన్నంటూ ఏదీ లేదు. అంతా తెగతింపులు చేసుకొని వొచ్చే ఎంతో ఆసక్తితోవొస్తే తీరా ఇలా పరిణమించింది. ఇక వెనక్కు తిరిగిపోవడం ఎలాగూ కుదరదు కాబట్టి అక్కడే ఏదో ఉద్యోగం చూసుకొని స్థిరపడితే మంచిదనే అభిప్రాయానికి వచ్చాడతను.

శారదకూడా అదే అభిప్రాయం వెలిబుచ్చింది.

వరుసగా ఐదురోజులపాటు తిరగ్గా తిరగ్గా ఓ కంపెనీలో గుమాస్తాఉద్యోగం లభించింది వందవిసవ్లు రూపాయలజీతం

ఓగడి అద్దెకుతీసుకొని కొద్దిరోజుల్యాక తన పేనతగురించి తెలుసుకోవాలనిపించిందతనికి. కానీ తనకు తానుగా మమతానుబంధాలన్ని త్రెంచివేసుకున్న అవిడంటేనే అసహ్యంకలిగి ఆప్రయత్నం విరమించాడు.

తనకువచ్చే జీతంలో తన్నూ భార్యా ఇద్దరూ పిల్లలూ బ్రతకడం బహుకష్టంగానే ఉంది. అప్పులకూడా చేయక తప్పేదేది. వాళ్ళ పెళ్ళిరోజుకు దూరదంలో బుకింగ్ చేసింది రోజురోజుకీ చార్జీలు పెరుగుతూ ఉన్నవి. దాక్టరులు చూపించాలంటే డబ్బుపైకి తీయడమే కష్టమైపోయింది.

నిండుకొన్నాయి

ఖరీదుకొన్నారు.

ఆపరిస్థితుల్లో అత్యవసరపడ్డకొద్దీ కొంత డబ్బు అప్పుగానైనా ఆదగాలనిపించినా శారద అంగీకరించక "అలా చేసేకంటే పస్తుండటం మేలంది".

ఓరోజున అనుకోకుండా జయ కనిపించింది.

జయ, శారదా స్కూల్ ఫైనల్‌దాకా క్లాస్‌మేట్స్ ఒకేఊరు.

జయ నీలకంఠాన్ని గుర్తుపట్టి పలకరించింది. వాళ్ళింటికి తీసుకువెళ్ళి విపరాలు అడిగి తెలుసుకుంది.

తానక్కడే డాక్టర్‌గా రెండుమాసాలు నుండి పనిచేస్తున్నట్లు ఖర్చు విజయేంతలో కారుప్రమాదంలో మరణించి నాలుగునెలల క్రితమే పుట్టిందని చెప్పింది.

శారదను చూడాలని నీలకంఠంతో వాళ్ళయింటికి వెళ్ళింది జయ.

ఆత్మీయులు కరవైపోయిన శారదకు జయనుచూడగానే కొండంత సంతోషం కలిగింది జయకు పనిపాటలుచేసుకున్న అందువల్ల నానీ, బుజ్జీలు జయ వద్దే ఎక్కువకాలం గడిపేవారు.

నానీని తనవెంట హాస్పిటల్‌కు తీసుకువెళ్ళేది ఆమె. ఆమెవద్దకొచ్చే రకరకాల రోగులను తాను పరామర్శించేవాడు నానీ.

కాలచక్రం కదలిక్రింద చూస్తుండగానే ఓ సంవత్సరం దొర్లిపోయింది.

ఓరోజు సాయంత్రం ఐదు గంటలు కావొస్తుంది. నీలకంఠంకోసంఎదిరిచూస్తూ శారద గుమ్మంలో నిల్చొంది.

అప్పుడే ఇండిమందు టాక్సీ ఆగడం గమనించి జయవచ్చింది కాబోలనుకొంది. కాని నీలకంఠం దిగడంతో ఆశ్చర్యపోయింది.

ఖరీదైన పళ్ళబుట్టలు, విలువైన వస్తువులు ఇంట్లో ప్రవేశిస్తున్నాయి టాక్సీలోంచి.

నీలకంఠం లోపలికి అడుగిడుతూనే "శారదా త్వరగాతాళంవేసెయ్యి. ఇక్కడే మనఅంగ్రుబులుఓనాటకం ప్రదర్శిస్తున్నారు మనకోసం టికెట్స్ బుక్ చేయించి వొచ్చాను" అన్నాడు.

బుజ్జి, నానీలు ఆరాటి జయవద్దకి వెళ్ళడం మూలాన పదినిమిషాల్లో సిద్ధమై గడికి తాళంవేసేసి నీలకంఠం ప్రక్కనే కూర్చొంది టాక్సీలో శారద.

నాటకం చూస్తుందన్న మాటేగానీ మనసుమాత్రంనాటకంమీదలేదు శారదకి.

తనభర్తకుఇంతడబ్బు ఎలావొచ్చింది? ఎవరైనా అప్పుగా ఇచ్చారా? ఊహుం! ఎవ్వరూలేరు. మరిలా వొచ్చింది? నాటకం ముగిసేదాకా దాన్నిగూర్చే ఆలోచిస్తూ ఉండిపోయింది.

టాక్సీలో కూర్చొన్నాక ఆడిగాడు నీలకంఠం "నాటకం ఎలా ఉంది శారదా?" అని.

అప్పటిదాకా ఆలోచిస్తూ ఉండిపోయిన శారద "ఆఁ... ఏమన్నారూ? నాటకమా? బాగానేఉంది. ఆ లవ్ ఏమంతబాగా ఆర్చ్

నీలకంఠం నవ్వుతూ అన్నాడు. "నాటకం బాగానేచూశావన్నమాట. అనేదేమన్నా నాటకమే."

శారద చప్పున తలపంచుకుని "నా మనసేం బాగాలేదండీ" అంది.

"అదేంటి శారదా! నాకు ఇంతపెద్ద ఉద్యోగం లభించినందుకు సంతోషంగా గడపాల్సిన సమయమిది ఇకనుంచి

(మిగతా 4వ పేజీలో)

తెలుగు చారిత్రక నవల

—శేషం రామానుజాచార్యులు

తెలుగు సాహిత్యంలో నూత్న చైతన్యముతో నవ నవలాడుచు, కొత్త యుగ మనబడు యుగము నవలా యుగం. ఆధునిక యుగంలో మిక్కిలి వ్యాప్తిలోనున్న నవలా ప్రక్రియ విశేషాదరణ పొందినది. నవలా యుగ ప్రభాతానికి చైతాళికుడు శ్రీ వీరేశలింగము పంతులుగారు. వీరు స్వీకరించని సాహిత్య ప్రక్రియలేదు. కాశీ మజిలీ-చిత్ర చిత్రమార్కుని వంటి కథలు వినే ఓపికలేదు. సమకాలిక జీవన సమస్యలను ప్రతిబింబించే తమ నవలలో వాస్తవిక జీవిత చిత్రణలు కొన్నుత్కృష్టమును కలిగించి జాగరికతా విధానమును జనరవి ప్రాయజడినే నవల.

నవలా యుగకర్తవీరేశలింగంపంతులుగారు "రాజశేఖర చరిత్రము" అను నవలను ప్రాయుటతో ప్రారంభం జరిగింది. నవలా సంప్రదాయము విదేశాల నుండి దిగుమతి అయినది. గోల్డుస్మిత్ రచించిన "వికార్ ఆఫ్ వేక్‌ఫీల్డ్" అను ఆంగ్ల నవలకు యిది అనువాదము. ఇది చారిత్రక నవల. వీరేశలింగంగారు చేపట్టిన ప్రక్రియయైనా సంఘ సంస్కరణోద్దేశము అంతర్భూతమై యుండును. సాంఘిక నవలకు చారిత్రక నవల కంటె వయస్సు తక్కువ. అయినా సాంఘిక నవలలో వున్న యౌవనము పూర్వ నవలలో కన బడుటయరుదు. చారిత్రకాంశములు పూర్తి ఆధారములతో లభించిన మీదట సహేతుకమనిపించిన మీదటగాని వ్రాయనలవి కాదు. అశాలవు ప్రజల జీవిత విలువలు-సాంఘిక విలువలు- గతించిన యుగాల జీవిత చిత్రాలు చిత్రించవలసినంటే చాలా ప్రయాస. ఏ కొంచెము ఆధారము సరిగా లేకపోయినా చరిత్రకే దెబ్బతగులుతుంది. ఏ కొందరు సిద్ధహస్తులో సమగ్రమైన చారిత్రక నవలలు వ్రాయగలిగినారు

చరిత్రలో కనిపించే ప్రసిద్ధపురుషులను, కొన్నిసార్లు తప్పక ఉదహరించి తన ఉపన్యాసము అందజేస్తుంది ఆబ్రహాలను. క్రీడాభిరామము మీ బంధుమిత్ర చారిత్రకనవల వంటిది. కా తప్పక యుగమునకది దర్పణము వంటి

ముగా కలిగి, ప్రజ

అంతర్భావానికి గొప్పదనువలలు-

ఈ నవలను గద్యాత్మకమగను పద్యాత్మకమగను ఉన్నవి. గద్యాలోకిలనులు-మధ్య కందరకలభాషిణుల పాత్రల నడుపెట్టు కొని స్వేచ్ఛా స్వాతంత్ర్యములతో పింగళి సూరన పద్యాత్మక నవల వ్రాసినాడు. అందుచరిత్ర-ప్రణయము కలిసి యున్నవి.

చారిత్రకనవలలప్పుడూనత్యాన్ని అధిగమించవు. గతకాలపు సంస్కృతిని నాగరికతను ఊహించి తన భావనా బలముచే అనేక విషయములను సమకాలిక సమస్యలను ఒకటిగా చేర్చి మహోన్నతమైన కళాఖండముగా సృష్టించాలి. చిత్రహస్యము-నికథలు-సింహాసన ద్వాత్రింశ శవభోజరాజీయము, కేయూరబాహు చరిత్రలు కవాత్మక కావ్యములు వీని ఆధారముగా చారిత్రక నవల సృష్టించవలసిన్న కవి మంచి భావుకుడైయుండి చరిత్రయనిన మిక్కిలి ప్రీతికర్గినవాడైవా యుండవలెను. యదార్థమైన విషయములు చరిత్రలో కోకొల్లలు. నవలలో కల్పనలుజాస్తి. సాంఘిక దృక్పథము కెండింటా సమానమే. చారిత్రక నవల వ్రాయనపుడుతీసికొనవలసిన జాగ్రత గొప్పది. సామాజిక జీవితంతో ముడిపడిన స్త్రీ పురుషుల అనుభవాలు-అనురాగాలు- ఉన్నవి ఉన్నట్టుగా వ్రాయబడునవి కొన్ని విషయాలు విజ్ఞానశాస్త్ర

కంటిన్న ఎడల ఎవ్వరికి కర్తృత్వంగా వ్రాస్తుం

డాలి నవలాకారుని ధ్యేయ

సార్వకాలికమైనది.

19వ శతాబ్ది ఆరంభం నుండే మధురవులలో కవులలో రచయితలలో నాటకకర్తలలో దేశాభిమానము పొడగూపింది స్వాతంత్ర్యోద్యమమును గుర్తుచేస్తున్న నవలలు వెలువడినవి ఆరోజులో "సిపాయి విప్లవం 1857"లను నవల బాలా విశిష్ట

(మిగతా 6వ పేజీలో)

ఉల్లాసకరమైన తాజా రుచిని అనుభవించండి
మీ దాహమును తీర్చుకోండి!

గోల్డ్ స్పాట్ యొక్క రుచి అపురూపమైనది, దానిని త్రాగుట వలన ఎంత మజా వస్తుంది! దాని మధురమైన తాజా రుచిని ఆనందించండి. పర్వతములలోని నెల ఏరుల చల్లని నీటి తాజాదనము గల ఈ పానీయమును త్రాగి పాటలేని ఆనందమును పొందండి.

మజా మజాగా తందండి... గోల్డ్ స్పాట్ త్రాగండి!

(తొలి పేజీ తరువాయి)

ముందు ఏకాగ్రత వుండదు. నీకిష్టమైనన్ని సూటులు నాకు కావల్సినన్ని మార్చా. ఒక్కటేమిటి మనకు కావలసినవన్నీ కొనుక్కోవచ్చు" అన్నాడు గాలిలో ఎగురుతున్న శారదముంగురులు చెత్తో కాంతగా నవరిస్తూ.

"నిజంగా..." నమ్మలేకపోయాం మొదటం మెరుపుతూ అంది శారద.

"అవును శారదా! ఇన్నాళ్ళు ఉద్యోగం తప్ప అలమటిస్తూ వచ్చారాని పోట్లు పడ్డాం. ఈవాళ నాకిలాంటి గొప్ప ఉద్యోగం లభిస్తుందని ఏనాడూ ఊహించలేదు. ఓ పుణ్యాత్ముడి సహాయంవలన సి. ఐ. డి. ఆఫీసర్‌గా ఉద్యోగం లభించింది. ఇక మనకు ఏలోటూ ఉండబోదు."

అంతలో టాక్సీ ఇంటిముందాగింది. శారదకు తెల్లారగట్ల మొలకువ వచ్చే సరికి నీలకంఠం స్నానం చేసేసి కుంపటి మీద కాఫీనీళ్ళు కాచున్నాడు. గబగబా తూము కెళ్ళేసరికే కాఫీ తయారై ఎదురుచూస్తోంది. పొగలుగ్రక్కుతూ.

"అంతకొందరేమొచ్చిందండీ" అంది ఇటలోపొన్ని కళ్ళలో చిందిస్తూ కాఫీ కప్పును అందుకొంటూ శారద.

"రాణీగారు మదీయ హస్తంజులచే జేసినకాఫీని సేవించి మమ్ము కృతార్థుల జేయ ప్రార్థితులు" అన్నాడు నీలకంఠం నవరాతి నాటకంలోని ఓ రైలాగును అనుకరిస్తూ.

శారద కాఫీ సిప్‌చేసి పళ్ళుమనిన్వి నాలగా ఉండండి. పంచదార ఎన్ని చెంచాలు వేశారేంటి కాఫీలో!" అంది.

నమస్తే శ్రీ పురుష దీర్ఘ వ్యాధులకు డా॥ ఎం హెచ్ ఖాదరు (Sexologist R.M.P. అతి మూత్రం, మధుమేహం, శుక్రస్వప్నం, దాంపత్యసౌఖ్యము లేక పోవుట, నుఖవ్యాధులు, మొదలగు వ్యాధులకు సంప్రదించండి. హోల్ హోల్ అమెరికన్ మెషీన్‌చే వైద్యం చేయబడును

Dr. Khokhar Dispensery, 1st floor, Opp Deepak Mahal, Narayanaguda, Hyderabad

(Khan & Sons)

శ్రీ అనంతపద్మనాభ

ఆర్ట్స్ అండ్ సైన్సుకాలేజి

సికింద్రాబాద్; హైదరాబాద్ జిల్లా.

(ఉస్మానియా యూనివర్సిటికి అనుబంధింపబడింది)

తేదీ 1-6-71న ప్రారంభింపబడింది

[illegible] కోర్సులలో ప్రవేశానికి

యు ప్రాస్పెక్టసులు

నుండి వసిరోజుల్లో

వెల్లించి పొంద

దాలస్వీకరించుకుంటుకో

[illegible] తేదీ-6/6/[illegible]

[illegible]

1. 3సంవత్సరాల డిగ్రీ కోర్సులో మొదటి సంవత్సరం

(ఎ) బి. ఎ. (బి) బి. ఎస్. సి, (సి) బి. కామ్.

(సం) ఎమ్. వీరమల్లప్ప

కార్యదర్శి

ROLLING SHUTTERS

హైదరాబాద్-20 ఫోన్: 72816

దేశంకోసం

అయ్యా సాంబా: శారదా! గొహతీనాకా ఆర్డెంటుగా వెళ్ళాల్సిన పనుంది. పనులు పోగానే బయలు: రాత్రివరకు రాగలనేమో ఒకవేళ మూడు రోజుల్దాకా రాకపోవచ్చునుకూడా. ఇవి ఖర్చులకు ఉంచుకో" అంటూ పందరూపాయలనోటుకుఅందించి బయటకు నడవబోయాడు.

కాని ఆరాత్రే తిరిగి వచ్చేశాడు.

ఈ మాట బుజ్జికి అట వస్తువులు, నానికి చిన్నసైకిల్ కొన్ని ఫేమ్‌టర్స్ ఓ రేడియోగ్రామ్ తెచ్చాడు

ఆ తర్వాత వరుసగా మూడురోజుల పాటు ఎక్కడికీ వెళ్ళలేదు. కాని ఆమూడు రోజులపాటు ఎందుకోగాని చిరాగ్గా ఉన్నాడు.

నాలుగోరోజు ఉదయం ఇంటిముందాగిన ఓ ప్లీమత్ కారులోంచి అందమైన అమ్మాయితొంగిచూస్తూ "బాసీఉన్నాడా!" అంది. శారద సమాధానమిచ్చేలోగానే నీలకంఠం పరుగెత్తుకొచ్చి "హలో... సునీత అలా కారులోనే ఉండిపోయావేం లోపలికిరా" అన్నాడు కారు ఫ్రంట్‌డోర్ తెరుస్తూ.

సునీత లోపలికొచ్చి సోఫాలో కూర్చొంటూ మెల్లగా అంది "ఆఫీసుకాపడం అసౌర్యంగా ఉంది, వాతావరణం బాగాలేని కారణంగా."

"అందుకే మూడురోజులుగా ఏదైనా కొత్తన్యూస్ వస్తుందేమోనని వెయిట్ చేస్తున్నాను. రేపు ఎలాగూ పూర్తిచేయక తప్పదు"

ఇంతలో శారద కాఫీ తీసుకొచ్చింది. సునీతను శారదకు పరిచయంచేశాడు. వాళ్ళు పెద్దాఫీసులో స్టెనోగా పనిచేస్తుం దిట!

సునీత అస్తేనలువుకాకపోయినా మామన ఛాయగా ఉంటుంది. కళ్ళు ఎప్పుడూ నిలిపిగా నవ్వుతూనే ఉంటాయనిపిస్తుంది. చలాకీగా కనిపిస్తూ ఎవరినైనా ఇట్టే ఆకర్షిస్తుంది. కానదీర్చిన ముక్కు, ఉంగరాలజుట్టు ఆమె అందాన్ని మరింతద్విగుణీకృతం చేస్తున్నాయి. సునీత కాస్సేపు నీలకంఠంతో ఏవేవో మాట్లాడి వెళ్ళిపోయింది.

ఆమరునాడు నీలకంఠం సూట్ కేస్‌తో టాక్సీలో వెళ్ళిపోయాడు హడావిడిగా. శారద ఎక్కడికని ప్రశ్నించనూలేదు అతను చెప్పనూలేదు.

రెండురోజుల్దాకా ఇందికిరాలేదు నీలకంఠం. శారద అతనికోసం ఎదురుచూస్తూ చూసి విసిగిపోయి ఆరోజు తనవెనింగ్ న్యూస్‌పేపర్ తిరిగేస్తూ ఉండిపోయింది. హఠాత్తుగా ఓపార్శ్వపుటలో ఆమెదృష్టి నిలిచిపోయింది. గబగబ ఆ పార్శ్వ తడవ సాగింది.

"రైలుపెట్టెలో ప్రేలుడు పలితంగా కలకలం. ఇద్దరుమరణం. అస్సాంలోని లుండింగ్‌స్టేషన్‌లో మోర అగ్ని ప్రమాదం. 84 మందికి గాయాలు. విద్రోహ చర్యగా అధికారవర్గాల ఊహాగానం"అని పెద్ద హెడ్డింగ్‌తో ప్రచురింపబడింది.

[illegible] వత్సరాల [illegible] లుండింగ్ స్టేషన్‌కు బయలేరి రమ్మన్నాడు. ఆ ఆక్సిడెంటుగూర్చి నీవూ వినేఉంటావు రావాలనుకొంటే త్వరగా కారెక్కు"అంది ప్రంట్‌డోర్ తెరుస్తూ.

లుండింగ్ స్టేషన్ దాపాపు పందగజాల దూరంలోదాకా నల్లకానంతాగుంది. పొగలు పొరమంతా తెగిపోయిన కాళ్ళు చేతులు తలలు రక్తంలో తేలియాడుతూ కనిపిస్తుంది. పిన్నలూ, పెద్దలూ, స్త్రీలూ, పురుషులూ అనేతేడాలేకుండా పెక్కుమంది ఆ ప్రమాదానికి గురయ్యారు.

తల్లులగోల్పోయిన పసిపిల్లల ఆక్రందనలతో, పతులగోల్పోయినసతులహృదయ విదారకమైన ఏడ్పులతో, తన యుల గోల్పోయిన మాతృమూర్తుల దీనాలాపనలతో ఆప్రదేశమంతా ప్రతిధ్వనిస్తుంది.

మరణించినవారిని అదేచేదిలేసిగాయపడిన వారిని మాత్రం అంబులెన్స్‌లో హాస్పిటల్‌కు తరలిస్తున్నారు. మరికొందరు కాన ఊపిరితో ఉన్నారు.

శారద ఆ హృదయ విదారక దృశ్యం చూసే సరికి తల తిరిగిపోయింది. వెళ్ళి కారులో కూర్చొంది. జయ తన పని ముగించుకొని కారులో కూర్చొంటూ "తన దీపకాన్నానికంతా కారణం ఎవరో ఇరువురు అజ్ఞాతవ్యక్తులని, వారు రెండు పెద్దనూట్ కేసులో రైలెక్కారని, ఆ నూటు కేసులు పెట్టెలోనే పడిలేసి అదవిలో దిగిపోయేరని

[illegible] డి. యం.

[illegible] లుండింగ్ స్టేషన్‌లో [illegible] ఆక్సిడెంటుగూర్చి [illegible] ఎన్నాళ్ళ నుండో శ్రీ వెంకటేశ్వరుడి ఫొటో దుమ్ము దులపాలనుంటూ కుదరక అరోజైనా దులపాలని ఓ స్టూల్‌లాక్కొని ఫొటో క్రిందకు తీయబోయింది. ఫొటో వెనుక నుండి డైరీ క్రిందబడింది.

ఇతరుల డైరీ చదవడం సభ్యతకాదను కొన్నా మనసులో వేధిస్తున్న అనుమానాలకు సమాధానం దొరుకోకపోతే తనకు పిచ్చెక్కేలా ఉంది కాబట్టి గబ గబా నీలకంఠం డైరీని తిరగేయసాగింది శారద.

చదవడం పూర్తి చేసేసరికే వొళ్ళంతా చెమటలు పోసింది. నాలుక పిడకతట్టుకుపోయింది.

అవును. ఇన్నాళ్ళు అర్థం చేసుకోలేకపోయింది తను. సి.ఐ.డి ఆఫీసర్ పదవి కల్పితమైనదే, యీ రోజు జరిగిన రైలు ప్రమాదానికి తన భర్తే కారకుడు.

అస్సాంలో రైలు ప్రమాదాలు సృష్టించి ప్రజల్లో భీతావహం కల్పించి, తమ కోరికలను నెరవేర్చుకొనాలనుకొంటున్నాడు. నాగాలు. అందుగ్గాను తన భర్తను నియమించారు.

రైలు పెట్టెలో బెమ్‌బాంబ్స్ పెట్టి మధ్య దారిలో వారు దిగిపోతుంటారు. తర్వాత అవి ప్రేలిపోయి వందలకొద్దీ ప్రజలు మరణిస్తారు. 12వ తేదీన లుండింగ్ స్టేషన్‌లో రైలును ప్రేల్చేయాలట!

అవును అది జరిగేపోయిందిగా యీ రోజు అనుకొంది శారద.

ఇక 17వ తేదీన మరొక ముఖ్యమైన రైలు మార్గంలో పట్టాలను తప్పించాలి

18వ తేదీన ఇంకో బోట్, 20వతేదీన మరో బోట్ ఇలా ప్రతిరోజు ఏదో ఓ కల్లోలం సృష్టిస్తూ పోవాలి యీ పరియాకు నీలకంఠం చీఫ్ అయినకు సహాయంగా విజయరామనీ అనే అతను తోడు పడతాడు. సునీత, శశిరేఖలు ఆయనకు కావాల్సిన సమాచారాన్నంతా సేకరించి పెడుతుంటారు దాని ప్రకారం ఆలోచించుకొని కార్యక్రమాన్ని కొనసాగించాలి

ఇందుకు ప్రతిఫలంగా ఒక్కో ప్రమాదానికి పాతికవేల రూపాయలు నాగా విద్రోహులు ఆయనకు బహుకారిస్తారు.

ఇన్నాళ్ళు ఉద్యోగం పేరిట ఆయన చేసే పనులకార్యాలివేనా?

శారదకు ఆ డైరీ చదవడం పూర్తి చేసేసరికి మతిపోతున్నట్టనిపించింది.

ఇన్ని వందల మందిని చంపి, ఇంతగా రక్తపుటేరులు పారించి తన భర్తమూట గట్టు కొంది ఏ మాత్రం పాతికవేలు.

ఇంత మందిని పొట్టబెట్టుకొని ఆ రక్తపుకూడుతో తన పొట్టనింపుకోదానికేనా?

తనకు గుడలు, ఇంటికి రేడియోసెట్టు, బుజ్జికి ఆటవస్తువులు, నానీగాడికి సైకిల్, తన మెళ్ళో నెక్లెస్, ఆయన చేతి వేలిరింగ్ ఇవన్నీ అపాపపు డబ్బువల్లనే తెచ్చాడా?

రేడియో, స్టేషన్ సరిగా కలవక విర్రవీగంగా అరుస్తోంది తన్ను గేలిచేస్తున్నట్లు కనిపిగా రేడియోని తీసి బద్దలుకొట్టాలనిపిస్తోంది. హడావిడిలో నానిగాడి సైకిల్ కాలికి తగిలేసరికి దూరంగా విసిరేసింది ఉక్రోషంతో ఐనా మనసులోని వేడి చల్లారడం లేదు.

ఇంకా తల్లులు గోల్పోయి విలపిస్తున్న ముక్కుపచ్చలారని ఆ పసిపాపలు కనులముందు తనివిస్తున్నారు. వారి హృదయ పోష తమను నాశనం చెయకపోదు.

భర్తలను గోల్పోయిన అభాగ్య స్త్రీల ఆక్రందనలు చెవులను బద్దలు చేస్తున్నట్టుంది. ఆ స్త్రీల పసుపు కుంకుమలు తుడిచేసిన తన భర్తను వాళ్ళు శాపనార్థాలు అదఃపాతాళానికి లాక్కెళ్ళక పోవు

తన భర్తకు అందరి ఉసురు తగలక పోదు.

తన భర్త దేశద్రోహి. ఉన్నయింటికి వాసాలు లెక్కించే కృతఘ్నుడు తన భర్త.

నీ భర్త దేశద్రోహి!

నీ భర్త మాతృద్రోహి!! అని ఎవరో నిలదీసి నిందిస్తున్నట్లనిపించింది.

ఈ విషయం బయట పడితే?

అమ్మో! ఇంతేనైనాకాదు! ఇంటిచుట్టూ పోలీసులు- భర్తను కైలాసు లాక్కెళ్ళడం మరణశిక్ష వేసియ్యడం - కానూ - తన పిల్లలూ బెట్టుకోకరు వుట్టకోకరు కావడం అందరూ తనను- అమర్చ రైలు ప్రమాదంలో అంతమంది ప్రాణాల్ప బలిగొన్న హంతకుడి భార్య అదిగో ఆవిడే-అదిగో ఆ అమ్మాయిని చూశారూదేశద్రోహి నేరం కింద జైలు కెళ్ళిన నీలకంఠం జూతురూ- ఇంకేం- తండ్రిలాగే కొడుకూ" అన్నీ సినిమాలో దీళ్ళలా చకచకా కనిపించ [illegible]

[illegible] తండ్రిలా కాకూడదు ఇంతకన్న హెచ్చుగా దుర్భర దారిద్ర్యాన్ని అనుభవించినానరే, కాని తండ్రిలా హంతకుడు- అందునా దేశద్రోహి అనిలే కాకూడదు. వాడుతమ తర్గర ఉంటే అవే గుణాలు రావొచ్చు. వారినిక్కడ ఉంచొద్దు. జయ కైతే భర్త పిల్లలులేరు. తన పిల్లలంటే ప్రాణం దానికి మేమేవరమూ లేకున్నా వారిని కంటికి రెప్పలా సాకుతుంది. ఆ విషయంలో తనకు సంపూర్ణ విశ్వాసం ఉంది.

తృప్తిగా నిట్టూర్చింది శారద.

తన భర్త దేశద్రోహి. మాటిమాటికీ అదే విషయం జ్ఞప్తికి రాసాగింది.

ఐనా తనభర్త తప్పేమీ లేదనిపించింది. ఆలోచించినకొలది శారదకు.

మానవుడు తాను తుమిపైజన్మించింది నుభించడానికేకాని, ఓపూటతింటూ మరోపూట పస్తులుంటూ కడుపు మాడ్చుకోడానిగ్గాదు. తను, తనభార్యా, పిల్లలూ, తన కొచ్చినదే ఆకలికి గిలగిల కొట్టుకొంటూ ఉంటే, తనడానికి తిండి సంపాదించడానికి ఉన్నమార్గాలన్నీ మూసుకుపోతే- తన కున్న డిగ్రీని జేతినపట్టుకొని అర్థమైన వాళ్ళచుటూ తిరిగినా ఫలితం లేకుంటే, దినం గడవడమే గండంగా పరిణమించినప్పుడు, ఏమగాలైనా దేశేపనేంటి? అయినా, తను ఆకలిబాధకు ఓర్చుకున్నా పిల్లలగతేంకాను?

అలాంటప్పుడు పిడికెడుతోదలేని వరిస్థితుల్లో ఆయన ఇలాంటి అర్థదారులు త్రాక్కారంటే, ఆయన్ని ఆడిపోసుకొని లాభంలేదు. దుర్భర దారిద్ర్యంతో పుట్టడమే మొదటినేరం.

పిరందరికన్నా మొదట నేరస్థులూ, గొప్పనేరస్థులూ 'కలదు కలడనెడి ఆ భగవంతుడే' జానెడు పొట్టకోసం ఇంత మందిని తన భర్త హత్యచేసే విషమ పరిస్థితుల్ని కల్పించిన ఆ భగవంతుడు- తాను చేసిన తప్పిదాల్ని ఎక్కడో మూలకు ముక్కుతూ మూలుగుతూ కూర్చొన్న ఆ భగవంతుడు కనిపిస్తే నిలదీసి ప్రశ్నించేది తాను.

ఒక్క మనిషిలో ఇంత స్వార్థాన్ని ఎందుకు సృష్టించావయ్యా? అని గట్టిగా అడిగేది?

ఇదేంటి? తను పిచ్చిగా ఆలోచిస్తుందేం? మానవుడు చేసే తుష్కృత్యాలన్నింటికీ భగవంతుడాబాధ్యుడు. తనకు జన్మనిచ్చింది తోటివాళ్ళను నాశనంచేయమనేనా?

తినడానికి తిండి లభించకపోతే అన్నమైన అర్థదారుల్ని తాక్కుమనేనా? ఆ

(మిగతా 6వ పేజీలో)

కవి పరిచయము:

శిలే నారాయణకవి

విశ్వకల్యాణ కవిని భావించు మనము నిత్య సత్యస్వరూపు వర్ణించు వాక్కు దీని జనవాలు పూజించు దివ్యకర్మ లేమి భూభారమలని కళేబరము

(పోతన చరితము)

ధర నెనుబదినాలుగు లక్షల జీవజాలములో నెల్ల మానవజన్మ సర్వోత్తమమైనది అంటుంటే "జ్ఞానానందం పెంపుగుటకు, మానవజన్మంబేకాని, పశుజీవుకటి లేదన్నారు అట్టి పరమ పావనమైన నరజన్మమనంటు దైవభక్తిరీతిన్నుడ్డి మోక్షసాధనమొనర్చు కర్తుడు ధన్యుడంగదా!

పద్నాగోగ్గజ్వలగు సత్కవీంద్రులలో పోతన, రామదాసు, త్యాగరాజు, తులసీదాసు, కబీరు మున్నగువారు; పీరందలు శ్రీరామచంద్రుని తమఆరాధ్య దైవముగా దొనర్చుకొనిన వారే.

"సర్వం లీలామానుషవేష చిన్మయ స్వరూపుని చిద్విలాసం మనము కేవలం నిమిత్తమాత్రులమ కర్మపాత్రులమని నమ్మి ఆ రామప్రభువుని గుణగణములనే కీర్తించు అదియే ఇహ పరసాధనమని తలచి కవితావస్తువునంచుగొని శ్రీరామ సాక్షాత్కారము దొరుకుకొనినాడు.

అట్టి భక్తకోటికిజెందినవారు శ్రీరామ భక్తశిఖామణి శ్రీ శిలేనారాయణ కవి వీరు పోతనపలె "కలదులోకనవేతి పోలమలో జలపుట్టి రసగంగలుప్పొంగి బసలుకొట్ట నుడుగులో తన యెద్దుటరు మిచ్చునకు.

అండఉర్వజ దైత్యుండన కోదండ భంజన పండిత బహుదండ మండిత నదుణ మండల మార్తాండ యాపజ్జాతియ గుండ దోషగండ ఇలమీమీతుల కండనిచ్చు పుత్తడి కొండ

నవింతురావోయి జేతినిండ ధూర్త శాతకు బహుదూరంబునీదండ దయబుంచుమాపీదరిదుండ యింట నింట నీకీర్తుల పంటనిండ నెలకాలంబు నీకీర్తి చల్లగుండ భద్రగిరి దక్ష శ్రీరామ! భక్తరక్ష! పాలమాకుల పురపుష్ప పాపక్షి! కవుల నన్ను సత్కవిత్వమన్నను మిక్కిలి మక్కువ.

తమ రచనలలో నీడిగువ విధముగా వెల్కొనిరి.

"కవుల దీవెనలందు కలుగుమేలు" కవులులేనినెలవు కళలుమానినతావు" "కవుల గలిగినచోట కలవన్నిలోకాలు" సత్కవులస్వాంతమేనీకునదనమంట్టు" "కవుల పెంపుసేయని వాడుకలుగుడు గాడె"

సత్కవిత్వము మించు సామ్రాజ్యమది యేది"

సంతోషమునుమించు సౌఖ్యమేది"

"నవరస నవనీత కవనపాకమదుటు తీవ్ర శుంఠలకేమి తీపినిచ్చు" ననియ తమకు గల కావ్యాభిమానమునుబాటు కొనెను. అదియద్భుత కావ్యమైనను భగవద్భక్తిని బోధించునది. కానట్లయితే "గణగుణ లక్షణ కవిత కావ్యమైన చవ్వనా నీ (రాముని) స్థితి జెప్పదేని" భక్తిరసహీనమైన కావ్యములు తప్పగా నుండునట.

ప్రహ్లాద చరిత్రము గేయకావ్యము :-

ఇందులో ప్రతిపాదమునందు పద మూడు మాత్రలుండును, పాదము చివరన "తందానతాన" యనుబదులుగా "జయ నారాయణా" యను ఎనిమిది మాత్రలుండును. ద్విపద పద రెండుపాదములకు మొదటయతియో, ప్రాసయతియో యుండును. అంత్యప్రాసముతప్పకయుండును. భక్త్యావేశముతో పాడుకొనుటకెంతో శ్రవణానందముగా నుండును. ఆబాలగోపాలమునకు నుబోధకముగా నుండును.

లీలావతీ! ప్రహ్లాదుడు:-

హరి విరోధికాదోయమ్మ - జయనారాయణ॥ అతిదయగలప్రభువతతమ్మ-జయనారాయణ॥ కుక్షినుంచె జగములు నమ్మ-పక్షపాతికాడుగదమ్మ-ఎవరి మనసునువారికి ఓగు ఎవరి మనసు వారికెవాగు - రోగి రుచుల తిండిగోరిన జాగుపడునెజ్వాధిరయమున- ఆవిధంబెదుర్మార్గములన్ ఆచరించి జీవకోట్లెంన్-బాధపడుచు బుద్ధులు లేక భగవంతుని పరికిక-తెలిసియిటుల వలికెదవమ్మ కలదేహరిలేనిదినువ్మ!జయ నారాయణ...భక్తకవీర కావ్యమునుండి.

"రామాలయములేని జాబ్యంబురాజ్యమే పెట్టరాజానుల సీమగాక.

రాపత్తులు తోడ్రాజులు - జాతుమేమనమైన కంటక వనముగాక

జలజేశు నిజుపని నిలయజనిలయమే కొరివి దయ్యంబుల కొంపగాక.

వాశరతికిగాని తనువదితనుకాని మొందివారిన నల్లగుండుగాక.

జానకీ తునికతలేని జనుని జన్మ జన్మమదియెట్టు మొరటుతోనమముగాక జ్ఞాన వరదుని చింతనలేని స్వాంత స్వాంతమదియెట్టు తుర్గంధ జాతిగాక; పైపద్యము పోతనగారి "వైకుంఠం బొగడని వక్త్రమ్ము వక్త్రమె" యను పద్యమును దలపింపజేయుచున్నది....

కవిరు కార్యపటుకులివి.

నాదునాజ్ఞకులొంగినగ్నయ్యయననూయ

అభ్యాగతులకు నాహారమిడరె

తన భర్తనానతి బాటలేకయెకదా!

చల్లమాంబ యతిథిశయ్యఁజనుట.

తనపతిమేరను బాటలేకయెకదా!

ఆశంద్రమతి రత్నసమ్మఁజనుట.

తనమగల నియతిఁ దప్పలేకయెకదా!

పొందాలి సతలోన బాధపడుట.

ప్రాణహానియైన మానహానియునైన

మానసంబుతోడ మగుపయెవుడు

ధవుని మేరదైన తరలుటే ధర్మంబు

నారికంతకంటె జారిలేదు.

"జానకివల్లభ శతకము" నుండి ఇది సాధ్యసమానమముతోఁ కూడుకొని సత్ కూటముగల మత్తద్విపకోకిల వృత్తములతో నలరారినది.

"పదువునేరవకయున్నఁ దవ్వక సంకటంబులు సిద్ధమౌ

తదువులెన్నియు నేర్చినన్ ఘనసౌఖ్యమేది కనంగన్

చదువున్ జదివించి సార్థకసారరూపుఁ దవైననిన్

జదువునేత్పిత జాఁడెపో! నెలజాన జానకివల్లభా!

కోకిల రామాయణము నుండి ఇందులో గూడ నన్నియు మత్తద్విపకోకిల వృత్తములేగలవు" రామనుజాకరా!" యను మకుటముగలదు.

"దుండగుల్ పడునాల్గు వేల్ శర భూష జాడులదంతు వే

దంత తంతముదీతిఁదైకొనదండి సింగము వోలె బల్

కంఠకంఠలుగాఁగఁ జెండితి కాలరుద్రుఁడ వౌ మను

ద్దంత యుద్ధకళాప్రవీణ విధాన రామ సుధాకరా!

ఖండకావ్యము నుండి "రైతులిద్ద" కి ర్షిక లో తొక్కలు చిక్కిపోవగను లొందిని రక్తము నీరుగాగలో దొర్కయు పీకుచుంత నిలదొల్చుచు మాంసము మట్టిగా గబల్ బుక్కుచు గ్రక్కుచుచిందిరద, బూనిశ్రమించి పలింప జేయుచున్, మెక్కుట

(మిగతా 6వ పేజీలో)

ఎస్. ఎస్. సి. ప్రభుత్వ పరీక్షలు 1971

విద్యార్థి డైమండ్ పొరెటి గైడ్లు

ఎస్. ఎస్. సి 10వ తరగతి ప్రభుత్వపరీక్షలు ఇంగ్లీషు, తెలుగు, హిందీ సామాన్య జీవ మరియు సాంఘిక శాస్త్రములకు ముఖ్యమైన మరియు పరీక్షలలో వచ్చు ప్రశ్నలకు జవాబులు వ్రాయడమెలా అన్నదానికి సిద్ధముగా నున్నవి. అన్ని పుస్తకములు పోస్టులో తెప్పించుకొనువారికి పోస్టేజి ఉచితము మొ తము నెట్టు ధర రు. 12-15 వెంటనే కింది అడ్రసుకు వ్రాసి తెప్పించుకొనండి, లేదా మీ ఊరిలో నున్న బుక్‌షాపులో కొనండి.

విద్యార్థి పబ్లికేషన్సు,

2 లాలీబహాదుర్ నేడియం, హైదరాబాదు-1.



లంసా

బాకాలలో టీ

లాసా

స్పెషల్ టీ

ఒకసారి వుపయోగించి రుచి చూడండి తుల్లి పదలి పెట్టరు

నీలగిరి టీ ఎంపోరియం

మోజంజాహీమార్కెట్, హైదరాబాద్

ఎల్లప్పుడు వాడండి

మద్రాసు

జాడీ బీడి

మంచి పొగాకుతో తయారైనది ప్రతిపోట అమ్మబడును ఎక్కడైనా అడగండి.

తయారుచేయువారు:

మద్రాసు జాడీ బీడి ఫ్యాక్టరీ

పాతబోయిగూడ, సికింద్రాబాద్

ఫోన్: 72694

(Jamsheed)

150 సంవత్సరాలు!

మీ దాంపత్య జీవితం ఆనందదాయకంగా వున్నదా, లేకపోతే చాలా అనుభవం గల డా॥ మలిక్ స్పెషలిస్టును సంప్రదించండి బలహీనతకు సరాల బలహీనతకు నిక్కచ్చియైన చికిత్స చేయబడును. 150 సంవత్సరాలనుంచి వైద్యమనేది వారి ఇంటవంశపారంపర్యముగా వచ్చుచున్నదని మరువకుడు అయనను మీరు సంప్రతించి కొత్త జీవితమును కొత్త శక్తిని బలాన్నిపొంది మీ దాంపత్య జీవితాన్ని దేనుకు సుఖమయం చేసుకోకూడదు? చికిత్స గోప్యముగా మందులు యంత్రాలతో చికిత్స చేయబడును వెంటనే మిచ్చును సంప్రతించు వేళలు ఉదయం 9-00 నుంచి వరకు 5-00 నుంచి 8-00 వరకు ఫోన్ నంబర్ 35401

మోడరన్ డిస్పెన్సరీ

వెంకటేశ్వర టాకీసువద్ద, పన్జాపోర్

నారాయణగూడ చౌరస్తా, హైదరాబాద్.

(BAP)

వాహనాలు/ఇంజనీరింగ్ చిల్లరస్టోర్సు/స్వాధీనపరచుకొన్న సరుకులు స్టోర్సు మొదలగునవి.

1971 జూన్ వేలం కార్యక్రమం

[భారీ వేలములకు మాత్రమే]

దిగువ తెల్పిన స్టోర్సులను బహిరంగ వేలంలో అమ్మబడును.

1. తేది, సమయం:- 11-6-1971 ఉదయం 10-30 గం.
వేలం ప్రదేశం:- కస్టమ్‌హౌస్, 16/1 స్ట్రాండ్‌రోడ్, కలకత్తా-1
స్టోర్సు:- కస్టమ్ స్వాధీన పరచుకున్న స్టోర్సు (రిఫ్రిజిరేటర్ ఎయిర్ కండిషనర్/ట్రాక్టర్/వివిధ విద్యుత్ పరికరములు మొ॥)

2. తేది, సమయం:- 16-6-1971 ఉదయం 10-00 గం
వేలం ప్రదేశం:- ఇ ఎస్ డి. పానగర్ (పశ్చిమ బంగాల్)
స్టోర్సు:- చిల్లర ఇంజనీరింగ్ స్టోర్సు (బోయిల్స్/పంగిల్స్/పిమ్పు/పైప్. డి. బోల్ట్స్/వైస్‌ఫిటింగ్స్ మొదలగునవి)

3. తేది, సమయం:- 17-6-71 ఉదయం 10-00 గం.; జూన్ 18, 19 తేదీలు రెండు రోజులు ఉ॥ 9-00 గంటలు.
వేలం ప్రదేశం:- సెంట్రల్ వెపాకల్ డిపో, పానగర్ (పశ్చిమ బంగాల్)
స్టోర్సు:- వాహనాలు 500 (ఫుమారు) (కార్లు/లారీలు/ట్రక్కులు/మోటార్ సైకిళ్ళు మొదలగునవి)

4. తేది, సమయం:- 25-6-1971 ఉదయం 10-00 గంటలు.
వేలం ప్రదేశం:- దంతక్‌బేస్. రంగియా (మూటాడ్ లోపల)
స్టోర్సు:- వెల్డింగ్ ప్లాంట్స్/ఫార్జింగ్ టూల్/ఇన్‌సినిరేటర్/వాహనాల కంప్రెస్సర్

నోటు:- (1) వివరాలకు ప్రతిపాదిత ఆక్షనీర్లను సంప్రదించండి -
(ఎ) మెసర్స్ గోపీచంద్ అండ్ సన్స్, 42 గణేశ్‌చంద్ర ఎవెన్యూ, కలకత్తా-13;1వ అంశమునకు
(బి) మెసర్స్ దరమపాల్‌చంద్ర అండ్ సన్స్-8 మదన్ వీధి కలకత్తా-13 2,3 అంశములకు
(సి) మెసర్స్ పర్స్‌అండ్‌కంపెని 161. దరంతలవీధికలకత్తా-18 4వ అంశమునకు.
2. అమ్మకములన్నీ "యదాస్థితి-పద్ధతి"పైనే ఉంటాయి వేలమునకురెండు రోజులు ముందుగా స్టోర్సును చూచుకోవచ్చు.
3. వరిమాణములు ఆ ప్రదేశంలో మార్చుచేయవచ్చును.

గవర్నమెంట్ ఆఫ్ ఇండియా

సరఫరా యంత్రాంగం

డైరెక్టరజనరల్ ఆఫ్‌సప్లయిస్‌అండ్‌డిస్పోజల్స్,

డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సప్లయిస్ అండ్ డిస్పోజల్స్ [డిస్పోజల్‌వింగ్]

6. ఎస్ప్లనేడ్ టర్స్, కలకత్తా-1

davp-71/114

కడుపు సర్దా లేదా?

వాయువు? కడుపులో ఆమ్లము?

గుండెల్లో మంట?

అజీర్ణము?

2 రెన్నీ నమలండి, సత్వరం కడుపులో హాయిగా వుంటుంది

mom/ni/2 11

పర్వమాన గ్రహస్థితి

(రవి 7వరకూ మృగశిర 1లో, తర్వాత 10వరకూ మృగశిర 2లో, తర్వాత మృగశిర 3లో. కుజుడు 10వరకూ శ్రవణం 4లో, తర్వాత ధనిష్ఠ 1లో. బుధుడు 6వరకూ కృత్తిక 3లో; 6వరకూ కృత్తిక 4లో, 9వరకూ రోహిణి 1లో, 11వరకూ రోహిణి 2లో తర్వాత రోహిణి 3లో. గురుడు అనురాధ 1లో వక్రగతిలో, శుక్రుడు 8వరకూ కృత్తిక 3లో, 11 వరకూ కృత్తిక 2లో. తర్వాత కృత్తిక 7లో శని కృత్తిక 4లో శని కృత్తిక 3లో. రాహువు ధనిష్ఠ 1లో కేతువు ఆశ్లేష 3లో,

చంద్రుడు 7ఉదయం వరకూ తులలో తర్వాత 8సాయంత్రం వరకూ వృశ్చికంలో, తర్వాత 11రాత్రి వరకూ ధనస్సులో, తర్వాత మకరంలో)

గమనిక

మేషాదిరాసుల క్రింద ఇచ్చిన తేదీలు జాతకచక్రములోని సూర్యరాశిని సుమారుగానూ నక్షత్రములు చంద్రరాశిని సూచించునవి. పాఠకులు చంద్ర, సౌర గోచారములను రెండింటినీ సమన్వయ పరచుకొని వారిఫలములను గ్రహించుట యుక్తము.



6-6-1971 నుండి 13-6-1971 వరకు

రచన:- ప్రొఫెసర్ మూర్తి, ఎం., ఏ., మేనేజింగ్ డైరెక్టర్ ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అస్ట్రాలజీ [రిజిస్టర్డు] చిక్కడపల్లి మెయిన్‌రోడ్డు హైదరాబాద్-20

మేషం

(అశ్విని, భరణి, కృత్తిక 1, ఏప్రిల్ 1, 5. నుండి మే 14, వరకు):-

శని ద్వితీయ నుండి రజితమూర్తి. అర్ధాష్టమశుభుడు గురుడు అష్టమమున రజితమూర్తి పాద శుభుడు. రాహుకేతువులు 10-4రాసులయందు తామ్రమూర్తులు సామాన్యులు.

రవి ద్వితీయమున అశుభుడు. కుజుడు దశమమున శుభుడు. బుధశుక్రులుద్వితీయమున శుభులు

చంద్రుడు 6వరకూ నవమంలో శుభుడు. తర్వాత 10వ తేదీవరకు అష్టమి నవమాల్లో అశుభుడు. 12న దశమంలో శుభుడు.)

మీ ఆర్థిక స్థితిని గూర్చి మీరీవారంలో ఏ మాత్రమూ చింతించవలసినపనిలేదు. ఈ వారపు ఆద్యంతాలలో మీచేతికి అధికమైన మొత్తాల్లో డబ్బు అందుతుంది. ఖర్చులు కూడా అంత ఎక్కువగా లేనందువల్ల మీరీవారాంతానికి తగినంత ఎక్కువ మొత్తాన్నే నిలువ చేసుకొనగల్గుతారని చెప్పవచ్చు.

మీ కుటుంబ వాతావరణం ఈవారంలో మీకెంతో మనశ్శాంతినీ ఉత్సాహాన్నీ అందజేయగల్గుతుంది. మీరీవారాంతంలో మీ బంధుమిత్రులలోనూ మీ కుటుంబ మందలి వ్యక్తులలోనూ కలసి ఏ దగ్గరి ప్రదేశానికైనా విహారయాత్రగా వెళ్లగల వీలున్నది

మీరీవారపు ఆద్యంతాలలో తలపెట్టుకున్న కార్యక్రమాలు చాలాభాగం విజయవంతమై కాగలవు. ఉన్నత స్థాయిగల మీ మిత్రుల సహకారం మీకు లభిస్తుంది.

వృషభం

(కృత్తిక 2,3,4, రోహిణి, మృగశిర 1, 2, మే 15 నుండి జూన్ 14వరకు):-

శని జన్మరాశిలో సువర్ణమూర్తి. అర్ధాష్టమశుభుడు గురుడు నక్షత్రమున సువర్ణమూర్తి పూర్తి శుభుడు. రాహుకేతువులు 9-3రాసులలో సువర్ణమూర్తులు. త్రిపాదాధిక శుభుడు.

రవి జన్మరాశియందు అశుభుడు. కుజుడు నవమమున అశుభుడు బుధుడు జన్మరాశియందు అశుభుడు. శుక్రుడు జన్మరాశియందు శుభుడు.

చంద్రుడు 6వరకూ షష్ఠ సప్తమములలో శుభుడు. తర్వాత అష్టమనవమములలో అశుభుడు)

మీ కుటుంబ వాతావరణం ఈ వారం మీకు సామాన్యమైన తృప్తిని మాత్రమే అందజేయగల్గుతుంది. ఈ వారపు ప్రథమార్థంలో మీ గృహానికి అతిథులు విచ్చేస్తారు. ద్వితీయార్థంలో మీ కుటుంబమందలి వ్యక్తుల ఆరోగ్యం విషయంలో జాగ్రత్త అవసరం

మీరీవారంలో ఏ ముఖ్య కార్యక్రమాలు తలపెట్టుకున్నా వాటిని ప్రథమార్థంలోనే ముగించివేయ యత్నించటం మంచిది ద్వితీయార్థం మీకంతగా అనుకూలించక పోవచ్చు

మీ ఆర్థికస్థితి కూడా ఈ వారంలో మీకు సామాన్యమైన తృప్తిని మాత్రమే అందజేస్తుంది ఈ వారపు ప్రథమార్థంలో మీ చేతికి కొంత డబ్బు అందుతుందికాని అది ఎక్కువ మొత్తంలో ఉండకపోవచ్చు

మిథునం

(మృగశిర 3, 4. ఆర్ద్ర పునర్వసు 1,2,3, జూన్ 14 నుండి జూలై 14 వరకు):-

(శనివ్యయమందు లోహమూర్తి-పూర్తి పాపి. గురుడు షష్ఠమున లోహమూర్తి పాపి రాహుకేతువులు 8-2రాసులలో రజిత మూర్తులు సామాన్యులు

రవి పంచమందు అశుభుడు కుజుడు అష్టమమున అశుభుడు. బుధుడు వ్యయమందు అశుభుడు. శుక్రుడు వ్యయమందు శుభుడు.

చంద్రుడు 6న పంచమంలో అంగారకుడు తర్వాత 11వరకూ షష్ఠ సప్తమములలో శుభుడు 12న అష్టమంలో అశుభుడు.)

మీరీవార మధ్యంలో తలపెట్టుకున్న కార్యక్రమాలు కొన్ని అయినా విజయవంతంకాగల వీలున్నది. కాని మీరు మీ ఆశయసిద్ధికై నిర్విరామంగా కృషి చేయవలసి యుంటుంది. మీ ఆరోగ్యంలో లోపం రాకుండా తగు ముందు జాగ్రత్తలు తీసుకోవటం అవసరమే కాగలదు

మీ ఆర్థిక స్థితి ఈ వారంలో మీకు సామాన్యమైన తృప్తిని మాత్రమే అందజేయగల్గుతుంది. ఈ వారపు ప్రథమార్థంలో మీ చేతికి ఏదోరీతిగా డబ్బు అందుతూనే ఉన్నప్పటికి ఖర్చులు చాలా ఎక్కువగా ఉండటం వల్ల మీరేమీ నిలువ చేసుకోనే వీలుండదు

మీ కుటుంబ వాతావరణం సర్వసాధారణంగా మీకు మనశ్శాంతినియగలదిగానే ఉంటుంది. మీ కుటుంబమందలి వ్యక్తులు మీకు తమ సహకారాన్ని అందజేస్తారు.

కర్కాటకం

(పునర్వసు 4. పుష్యమి, ఆశ్లేష; జూలై 15నుండి ఆగస్టు 14వరకు):-

(శనిలాభమందు సువర్ణమూర్తి. పూర్తి శుభుడు గురుడు పంచమమున సువర్ణమూర్తి పూర్తి శుభుడు. రాహుకేతువులు 7-1 రాసులలో లోహ మూర్తులు, పూర్తి పాపులు.

రవి ఏకాదశమున శుభుడు. కుజుడు సప్తమమున అశుభుడు. బుధశుక్రులు ఏకాదశమున శుభుడు.

చంద్రుడు 9వరకు చతుర్థ పంచమములలో అశుభుడు తర్వాత షష్ఠ, సప్తమమాలలో శుభుడు.)

మీ ఆర్థిక స్థితి ఈ వారంలో మీకెంతో సంతృప్తినియగల్గుతుందనే చెప్పవచ్చు. ఈ వారపు ప్రథమార్థంలో మీ చేతికి తప్పక అందుతుందని ఎదురుచూచిన డబ్బు సకాలంలో లభించక పోయినప్పటికి మీ కేమీ ఇబ్బంది కలుగదు.

మీకుటుంబ వాతావరణం ఈ వారంలో మీ కెంతో ఆనందోత్సాహాలను అందజేయగల్గుతుందని చెప్పవచ్చు. యీవారపు ద్వితీయార్థంలో మీ గృహంలోగాని, మీకు సన్నిహితులైన బంధు మిత్రుల గృహాలలోగాని ఏవైనా శుభకార్యాలు జరగటమూ మీకు అందులో ఉత్సాహంతో పాల్గొని ఆనందించటమూ సూచింపబడుతున్నాయి

మీరీవారపు ద్వితీయార్థంలో నిర్ణయించుకున్న కార్యక్రమాలన్నీ విజయవంతమై కాగల్గుతాయని చెప్పవచ్చు

సింహం

(మఘ, పుబ్బ, ఉత్తర 1, ఆగస్టు 15 నుండి సెప్టెంబరు 14వరకు):-

(శని దశమంలో తామ్రమూర్తి. పాదాధిక శుభుడు. గురుడు చతుర్థంలో తామ్రమూర్తి. పూర్తి పాపి. రాహుకేతువులు 6, 12రాసుల యందు తామ్రమూర్తులు పాద శుభులు

రవి దశమమున శుభుడు. కుజుడు షష్ఠమున శుభుడు. బుధుడు దశమమున శుభుడు శుక్రుడు దశమమున అశుభుడు.

చంద్రుడు 6న తృతీయంలో శుభుడు తర్వాత 11వరకూ చతుర్థ పంచమములలో అశుభుడు, 12న షష్ఠము శుభుడు.)

మీ కుటుంబ వాతావరణం యీ వారంలో మీకు మనశ్శాంతిని, ఉత్సాహాన్నీ అందజేయగలదిగానే ఉంటుందని చెప్పవచ్చు; మీ బంధుమిత్రులూ, మీ కుటుంబ మందలి వ్యక్తులూ మీకు తమ సహకారాన్ని తప్పక అందజేస్తారు.

మీరీవారపు ఆద్యంతాలలో నిర్ణయించుకున్న కార్యక్రమాలు చాలాభాగం విజయవంతమై కాగల్గుతాయని చెప్పవచ్చు ఉన్నత స్థాయిగల మీ మిత్రుల సహకారంవల్ల మీరు మీకు సంబంధించినఅన్ని రంగాలలోనూ అభివృద్ధిని సాధిస్తూ ముందుకు పోగల్గుతారు.

మీ ఆర్థిక స్థితిని గూర్చి మీరీవారంలో ఏ మాత్రమూ చింతించవలసిన పనిలేదు. యీ వారపు ఆద్యంతాలలో మీ చేతికి అధికమైన మొత్తాలలో డబ్బు అందుతుంది అందువల్ల మీరు కొంతయినా నిలువ చేసుకొనే వీలు కూడా ఉంటుంది.

కన్య

(ఉత్తర 1, హస్త,చిత్త 1,2; సెప్టెంబరు 15 నుండి అక్టోబరు 14 వరకు)

(శని నవమంలో రజితమూర్తి, అర్ధాధిక శుభుడు. గురుడు ద్వితీయంలోరజిత మూర్తి పాదశుభుడు. రాహు కేతువులు 5-11 రాసులలో రజిత మూర్తులు త్రిపాద శుభులు.

రవి నవమమున అశుభుడు కుజుడు పంచమమున అశుభుడు. బుధుడు నవమమున అశుభుడు శుక్రుడు నవమమున శుభుడు.

చంద్రుడు 9న ద్వితీయములో అశుభుడు. 7,8,9లలో తృతీయమున శుభుడు తర్వాత చతుర్థ పంచమములలో అశుభుడు.)

మీరీవారంలో ఏ ముఖ్య కార్యక్రమాలు తలపెట్టుకున్న వాటిని యీ వారపు ప్రథమార్థంలోనే నిర్వహించ ప్రయత్నించటంద్వితీయమున అశుభుడు. బుధుడు షష్ఠమున శుభుడు. శుక్రుడు షష్ఠమున అశుభుడు.

చంద్రుడు 6న పంచమములో శుభుడు. 7, 8, 9 తేదీలలో వ్యయమందు అశుభుడు. 10, 11 తేదీలలో ఉన్మరాశియందు శుభుడు, 12న ద్వితీయమున అశుభుడు.

మీకీవారంలో ఏ ముఖ్య కార్యక్రమాలు తలపెట్టుకున్నా వాటిని ఈ వారపు ద్వితీయార్థంలో నిర్వహించ ప్రయత్నించటం మంచిది. ప్రథమార్థం అంతగా అనుకూలించక పోవచ్చు. లాభ ఉన్నత స్థాయిగల మీ మిత్రుల సహకారంవల్ల మీరు మీకు సంబంధించినఅన్నిరంగాలలోనూ అభివృద్ధిని సాధిస్తూ ముందుకు పోగల్గుతారు.

మీ ఆర్థికస్థితి మీకీవారంలో సంతృప్తినీయగలదిగానే ఉంటుందని చెప్పవచ్చు. ప్రథమార్థంలో ఖర్చులు ఎక్కువగా ఉన్నప్పటికీ ద్వితీయార్థంలో మంచి ఆదాయం ఉండటంవల్ల మీ యిబ్బందులు తొలగిపోతాయి.

మీ కుటుంబ వాతావరణం మీకు మనశ్శాంతినీ, ఉత్సాహాన్నీ అందజేయగలదిగానే ఉంటుంది ద్వితీయార్థంలో మీ గృహానికి అతిథులు విచ్చేస్తారు.

మకరం

(ఉత్తరాషాఢ, 2, 3, 4, శ్రవణం ధనిష్ఠ 1, 2, జనవరి 14 నుండి ఫిబ్రవరి 14 వరకు)

(శని పంచమమున రజితమూర్తి,అర్ధశుభుడు. గురుడు లాభమున రజితమూర్తి పూర్తి శుభుడు. రాహు కేతువులు 1-7 రాసులలో తామ్రమూర్తులు పాపులు)

రవి పంచమమున అశుభుడు. కుజుడు ద్వితీయమున అశుభుడు. బుధుడు పంచమమున శుభుడు.

చంద్రుడు 9 వరకూ దశమి ఏకాదశమములలో శుభుడు. 10, 11 లలో ద్వాదశమున అశుభుడు. 12న జన్మరాశియందు శుభుడు.

మీ ఆర్థికస్థితి ఈ వారంలో మీకు తప్పక సంతృప్తి నీయగల్గుతుంది. ఈ వారపు ప్రథమార్థంలో మీచేతికి అధికమైన మొత్తాలలో డబ్బు అందుతుంది. ద్వితీయార్థంలో ఖర్చులు అధికంగా ఉన్నప్పటికీ మీరీ వారాంతానికి తగినంత ఎక్కువ మొత్తాన్నే నిలువచేసుకొనగల్గుతారని చెప్పవచ్చు.

మీ కుటుంబ వాతావరణం ఈ వారంలో మీకు మనశ్శాంతినీ, ఉత్సాహాన్నీ అందజేయ గల్గుతుంది. ఈ వారపు ప్రథమార్థంలో మీ గృహానికి అతిథులు విచ్చేయటమూ, మీరు వారిని ఎంతగానో ఆదరించి వారి మన్ననకుపాత్రులు కాగల్గటమూ సూచింపబడుతున్నాయి.

మీరీ వారంలో ఏ ముఖ్య కార్యక్రమాలు తలపెట్టుకున్నా వాటిని ఈ వారపు ప్రథమార్థంలో నిర్వహించ ప్రయత్నించడం మంచిది.

కుంభం

ధనిష్ఠ 3, 4, శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3, ఫిబ్రవరి 15 నుండి మార్చి 14 వరకు)

(శని చతుర్థమున లోహమూర్తి,పూర్తి పాపి. రాహు కేతువులు 12-6 రాసులలో రజితమూర్తులు అర్ధశుభులు,

రవి చతుర్థమున అశుభుడు. కుజుడు వ్యయమందు అశుభుడు. బుధ శుక్రులు చతుర్థమున శుభులు.

చంద్రుడు 6న నవమంలో అశుభుడు తర్వాత 11 వరకూ దశమ ఏకాదశములలో శుభుడు 12న ద్వాదశమున అశుభుడు.

మీ కుటుంబ వాతావరణం ఈవారంలో మీకు ఆనందోత్సాహాలను అందజేయగల వీలున్నది. ఈ వారం మధ్యంలో మీ గృహంలో ఏ వైనా శుభకార్యములు జరగటమూ, మీరు వాటిలో ఎంతో ఉత్సాహంతో పాల్గొని ఆనందించడమూ సూచించ బడుతున్నాయి

మీరీ వారమధ్యంలో తలపెట్టుకున్న కార్యక్రమాలు చాలా భాగం విజయవంతం కాగల్గుతాయి. మీ మిత్రులసహకారం మీకు లభిస్తుంది.

మీ ఆర్థిక స్థితిని గూర్చి మీరీవారంలో ఏమాత్రమూ చింతపడవలసిన పనిలేదు. ఈ వారమంతా మీ చేతికి ఏదోరీతిగా డబ్బు అందుతూనే ఉంటుంది. ఖర్చులు అధికంగా ఉన్నా మీరీ వారంలో ఏ కొంత మొత్తాన్నయినా నిలువ చేసుకొనగల్గుతారని చెప్పవచ్చు.

మీనం

(పూర్వాభాద్ర 4 ఉత్తరాభాద్రపదేతి మార్చి 15 నుండి ఏప్రిల్ 14 వరకు)

శని తృతీయమున తామ్రమూర్తి పాద శుభుడు. గురుడు నవమమున తామ్రమూర్తి అర్ధ శుభుడు. రాహు కేతువులు 11.5 రాసులలో లోహమూర్తులు సామాన్యులు.

రవి తృతీయమున శుభులు కుజుడు ఏకాదశమున శుభుడు బుధుడు తృతీయమున అశుభుడు శుక్రుడు తృతీయమున శుభుడు.

చంద్రుడు 9 వరకూ అష్టమ నవమములలో అశుభుడు. తర్వాత దశమ ఏకాదశములలో శుభుడు

మీరీవారంలో ఏ ముఖ్య కార్యక్రమాలు తలపెట్టుకున్నా వాటిని ఈ వారం ద్వితీయార్థంలో నిర్వహించ ప్రయత్నించటం మంచిది ఈ సమయంలో మీ ప్రయత్నాలు విజయవంతం కాగలవు ఉన్నతస్థాయిగల మీ మిత్రుల సహకారం మీకు లభిస్తుంది.

మీ ఆర్థిక స్థితిని గూర్చి మీరీవారంలో ఏ మాత్రమూ చింతించ వలసిన పనిలేదు ఈ వారపు ద్వితీయార్థంలో మీకు మంచి ధనలాభం సూచింప బడుతోంది. అందువల్ల మీరీ వారాంతానికి తగినంత ఎక్కువ మొత్తాన్నే నిలువ చేసుకొనగల్గుతారు.

మీ కుటుంబ వాతావరణం మీకు మనశ్శాంతినీ, ఉత్సాహాన్నీ అందజేస్తుంది మీకుటుంబ మందలి వ్యక్తులూ మీ బంధుమిత్రులూ మీకు తమ సహకారాన్ని తప్పక అందజేస్తారు.

మీ ప్రశ్నకు జవాబు

1. టి. జానకిరాం. హైదరాబాద్:- మీరు గ్రాడ్యుయేట్ అవుతారు.
2. వి. లక్ష్మణరావు, కొత్తకొండ:- రావచ్చు
3. ఎమ్. ఆర్. జేమ్స్, హైదరాబాద్:- జీవితంలో ఎప్పుడు ఏ కాస్త సౌందర్యపోటుతో వ్యవహరించినా ఇతరులవల్ల మనకు ఏకొంతో నష్టం జరుగుతూనే ఉంటుంది మనం ఎక్కడ సౌందర్యపద్ధాలో పూర్వ సంఘటనలను పునశ్చరణ చేసుకొని తెలుసుకొన గలిగితే ఇకముందయినా కష్టం కలుగకుండా నివారించుకోవచ్చు. ప్రస్తుతానికిఆఅమ్మాయి మిమ్మల్నిరవంచల రూపాయిల ఖర్చుతోనే వదిలివేసినందుకు ఆమెకు ధన్యవాదాలర్పించటం ఉత్తమం. తగాదాను తిరగతోడటంవల్ల మీలోని బలహీనతే బయటపడుతుంది తప్ప వేరే ప్రయోజనమేమీ ఉండదు. మీరు ఎంతో ముఖ్యమనుకున్న ఉత్తరం ఎవరిచేతిలో ఉన్నా మీకు వచ్చే నష్టమేమీలేదు. ఈవిషయాన్ని పూర్తిగా మరిచిపోయినాగాని నిద్రపోండి నిద్రపట్టకపోతేమేలేవరకూ ఆగ వంతకాని ప్రార్థించుకుంటూఉండండి
4. రాజేశ్వరరెడ్డి, నిర్మల్:- ఎదుటి వ్యక్తికి వంకలు పెట్టడం జన సామాన్య లక్షణం. అలా వంకలు పెట్టేప్పుడుకూడా వారికి నిర్దిష్టమైన అభిప్రాయాలుండవు ఏదో ఆ సమయానికి అలాఅనేస్తారు. అంటే కాని వాటిని వెనుక ఎంతో దృఢమైన భావన ఉంటుందనుకోవటంఅనతలివితక్కువే అవుతుంది ఎవరుమనల్ని పిచ్చివాడని పెక్కిరించినా, అమాయకుడని జాలిచూపినా, మంచివాడని ముఖం ముందుపొగడినా వాటిని అంతగా బాధపడేయనక్కర లేదు. తనలోని లోపాలేమిటో గ్రహించుకుంటూ, నలుగురితోకలిసి మెలసి నడవాగా కృషిచేసుకుంటూ, తిట్టుకుంటూ,వారిపోయేవాడ్నివంకలు పెడుతూ ఏ విషయాన్ని సీరియస్‌గా తీసుకోకుండా కాలంగడిపి వేయగల్గటమే తెలివిగలవాడి లక్షణం.

జీవితంలో ఏదో సాధనకార్యంసాధించాలనుకోవడం కూడా తెలివితక్కువతనంగానే పరిగణించటం అవసరం. వి, రమాదేవి, వర్గపల్లి; సందేహం అక్కరలేదు.

5. ఎస్. దేవి, హైదరాబాద్; మీరు వైద్యులు చదివి ఉద్యోగంచేస్తారు సులువదగల్గుతారు. ఇతర విషయాలను గురించి ఆలోచించటం అనవసరం.

6. వి. రమాదేవి, వర్గపల్లి; సందేహం అక్కరలేదు.

7. ఎస్. దేవి, హైదరాబాద్; మీరు వైద్యులు చదివి ఉద్యోగంచేస్తారు సులువదగల్గుతారు. ఇతర విషయాలను గురించి ఆలోచించటం అనవసరం.

దేశంకోసం

(4వ పేజీ తరువాయి)

భగవంతుడు చెప్పింది.

లేదు. లేదు దేవుడనేవా డెవడైనా ఉంటే ఇలాంటి ఘోరకృత్యాల్ని ఏనాడూ ఆచరించనిని ప్రోత్సహించడు

అయితే మాను సృష్టించిన మానవుడే అనేక దుష్కృత్యాలు చేస్తూ, ఆ తప్పులన్నీ తనకు అపాదిస్తుంటే మక్కువ, కళ్ళు మూసుకొని దూరంగాకూర్చోడు.

అనుకు "కలడు కలండనెడివాడు కలడో లేడో?"

పిల్లవాడు ఎంతగా సమర్థించుకొందామన్నా తన అంతరాత్మనుమాత్రం తాను వంచించలేకపోయింది. అది ఏడుగురు తిరుగుతూనే ఉంది. నాభర్త దేశద్రోహిని ఘోషిస్తుంది.

అవును తనభర్త ముమ్మాటికి దేశద్రోహి

తన మనుగడకు కారణభూతురాలైన ఈ జన్మభూమికి, మాతృమూర్తియైన భారతీదేవికి ద్రోహం తలపెట్టబూనుకొన్నవాడు తన భర్త!

తనభర్త గజదొంగైనా గౌరవించేదేమో కాని- దేశద్రోహిని మాత్రం భర్తగా గౌరవించలేదు తనకళ్ళముందే తనభర్త దేశద్రోహిగా కనిపించగూడదు.

తనభర్త ఎవరూ క్షమించరాని తప్పే చేశాడు పశ్చాత్తాపంతో కూడా కడిగి వేసుకోలేని తప్పిదమేచేశాడు. కాని ఇతరులెవరూ ఆయన్ని శిక్షిస్తే తాను భరించలేదు. కాబట్టి భార్యగా ఆ శిక్షేదో తానే ఇస్తే-

శారద గబగబలేచి మోహంతడుక్కొని వాకిలిదాటుకొంది. జయ ఇంకా డిస్పెన్సరీ నుండి ఇంటికి రాకుండొచ్చు. త్వరగా రిక్షాలో డిస్పెన్సరీకి వెళ్ళి నిద్ర సరిగా రావడం లేదని చెప్పి స్లీపింగ్ టాబ్లెట్స్ కొన్ని అడిగి తీసుకొంది.

ఇంటికి తిరిగి వొచ్చేసరికే నీలకంఠం ఈజీచెయిర్‌లో కళ్ళు మూసుకొని పడుకొన్నారు అంటగా

శారద వొచ్చిన అలికిడికి కళ్ళు విప్పి చూశాడు. ఎప్పుడొచ్చారు. జయవొచ్చి కెళ్ళి వొస్తున్నా. కాఫీ తెస్తున్నా ఉండండి అంటూ తనలో ఎలాంటిభావాలు కన్పించకుండా జాగ్రత్తపడుతూ లోపలి కెళ్ళింది శారద.

రెండు తప్పుల్లో తిరిగొచ్చింది శారద. ఇరువురూ కాఫీ త్రాగారు

అతిగావాడిన స్లీపింగ్ టాబ్లెట్స్ తెల్లారే సరికి వారిరువురికి ఈ లోకం నుండి పిడ్కిలు చెప్పాయి

(దాదాపుదినం పత్రాలాక్షితంఅస్సాం రాష్ట్రంలో లుండింగ్ స్టేషన్‌లో వాస్తవంగా రైలు ప్రమాదం- విద్యార్థులకు మూలంగా-జరిగిన సంఘటన రచనకు కథరూపాలనిపించింది. సంఘటన నిజమే బనా పాత్రలు మాత్రం కల్పితం. రచయిత)

డాక్టరవండి

పోస్టుద్వారా హోమియోపతి తరగతి ఎఫ్. డి. హెచ్. డిప్లొమా పొందండి! ఉచిత ప్రాస్పెక్టస్‌కు వ్రాయండి.

MIND HOMOEOPATHIC COLLEGE, (ABS) SONEPAT (HARYANA)

35సం॥ అనుభవం
నరిశెట్టి జనము మందులు పనిచేయుట మొదలగు వాదులకు ఆపరేషన్ లేకుండా గారంటీగా బాగుచేయబడును
ఆండ్ అనుపతి
గోలిగూడ నయ మెడిసిన్ హాలు, రామముందిర్ రోడ్, హైదరాబాద్-12 ఆంధ్ర
ఫోన్ నెం: 42870 ఇంటిఫోన్ 38544.
(Khan & Sons)

క్రొత్త మైమరపించే లవెండర్

మురిపించే సుగంధ మాధుర్యాలు
లక్మె లవెండర్ బ్యూటీ టాల్క్‌తో

Lakme LAVENDER BEAUTY TALC

పరవశంచేసే వాసనా లహరులు, లవెండర్‌తోనే అది కల్పిస్తుంది ఆధునిక పరిమళాలు. లక్మె లవెండర్ బ్యూటీ టాల్క్...మతి మెత్తనిది, అతి నక్కనిది, అత్యంత తాజాదనం కల్గించేది. ప్రతిరోజూ లక్మె లవెండర్ టాల్క్ లోగాలలో దొరికిపోంది. అది ఒక మాతవాసుపరం... నేటికీ...ఎప్పటికీ...

తయారుచేసినవారు: లవాంబు, పెరంబదూర్, మద్రాస్ పౌండర్ మరియు బ్రోకర్ లి.

అద్భుతమైన రుచి
ఒక లక్షణమైతే

బలవర్ధకమైన పోషకత్వం మరొక శ్రేష్ఠమైన లక్షణం

అహా! కరకరలాడిస్తూ తినటం పోషణ పొందటం ఎంత బాగుంటుంది! పార్లే గ్లూకో బిస్కట్లలో పాలు, గోధుమ వంటివారలోని సారం, అత్యధికంగా ప్రోటీన్లు, విటమిన్లూ కూడా ఉన్నాయి.

పార్లే గ్లూకో బిస్కట్లు

ప్రత్యేకించి పిల్లలకు ఎంతో మంచివి

భారతదేశంలో అత్యధికమైన అమ్మకం కలిగిన బిస్కట్లు

everest/7/PP Tel